క్లుప్తంగా

మంత్రి సురేఖకు సన్మానం



గీసుకొండ: మండలానికి చెందిన వైస్ ఎంపీపీ రడం శ్రావ్య, రడం భరత్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. 16వ డివిజన్ ధర్మారం నాయకులు గోదాసి రాజ్‌కుమార్ (చిన్న), వీరేశం, 15వ డివిజన్ నాయకులు ఎలగొండ ప్రవీణ్ మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపీటీసీలు వీరారావు, కాయిత భిక్షపతి, సర్పంచ్ గాజర్ల గోపీ, దండె సుమన్, రౌతు యుగేందర్ తదితరులున్నారు.

ప్రజాగ్రంథాలయ కార్యవర్గం ఎన్నిక

గీసుకొండ: మండలంలోని కొమ్మాల గ్రామంలోని ప్రజాగ్రంథాలయం ఏర్పడి మూడేళ్లు గడచిన నేపథ్యంలో వ్యవస్థాపకులు ఈర్ల అనిల్, సాయిలి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మండల రాజు, ఉపాధ్యక్షుడుగా తాళ్లపెల్లి సతీశ్, కార్యదర్శిగా కాసు వంశీ, సహాయ కార్యదర్శిగా సాయిలి రాజు, కోశాధికారిగా ఈర్ల సురేశ్, కోఆర్డినేటర్లుగా ఊరుకొండ రంజిత్, ఆరాఫత్, కార్యవర్గ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు.

పాస్టర్ల సంఘం మండల కమిటీ ఎన్నిక



రెడ్డి మత్తయ్య

నల్లబెల్లి: పాస్టర్ల మండల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు రెవరెండ్ రామగోని కొంరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా రెవరెండ్ ఈపీ.ప్రసాద్, అధ్యక్షుడిగా రెవరెండ్ రెడ్డి మత్తయ్య, కార్యదర్శిగా రూబెన్, కోశాధికారిగా మహేందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఖానాపురం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సుమణవాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాషబోయిన ఐలయ్య, ఎంపీటీసీ కవిత, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి



చెన్నారావుపేట: మండలంలోని ఎల్లాయగూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకుడు బాషబోయిన ఉపేందర్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జినుకుల కనకమల్లు, ఎంపీటీసీ రమబాయి, మైబూసింగ్ రాథోడ్, మంచాల సదయ్య, నన్నెబోయిన రమేశ్, వెంకన్న, రూపిక శ్రావణ్, చిప్ప ఈశ్వర్, తదితరులు పరామర్శించారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



రాయపర్తి: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని జయరాం తండా(కె)లో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన లావుడ్య మాంజ్యానాయక్‌కు చెందిన దుక్కిటెద్దు వ్యవసాయ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంగళవారం మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని రైతు మాంజ్యానాయక్ తెలిపారు. తనను విద్యుత్ శాఖ, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.

వర్ధన్నపేట: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు



నర్సంపేట రూరల్ : దాసరిపల్లి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి



అర్హులందరికీ 'ఆరు గ్యారంటీలు'

● ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని లక్నెపల్లి, ముగ్దుంపురం, దాసరిపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన సభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే ప్రసంగించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో..

నర్సంపేట మండలంలోని ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సభలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి నెల్లుట్ల సుమన్ మాట్లాడారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి బృందం సభ్యులు తాళ్ల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి, మర్రిపల్లి, మల్లంపల్లి, గొల్లపల్లి, పొనకల్ గ్రామాల్లో జరిగిన సభలకు ఎమ్మెల్యే మాధవరెడ్డి హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల కళాజాత ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఊర్మిళ, స్వామి, పైడయ్య, రమేశ్, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఏఓ దయాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తేనే సక్సెస్ : రేవూరి

గీసుకొండ: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్సెస్ అవుతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని మరియపురం, కొమ్మాలలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఎమ్మెల్యేను మరియాపురం సర్పంచ్ బాలిరెడ్డి సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బీమగాని సౌజన్య, తహసీల్దార్ రియాజుద్దీన్, కొమ్మాల సర్పంచ్ వీరాటి కవిత, ఎంపీటీసీ గోపాల్, ఎంపీడీఓ వీరేశం, స్పెషల్ ఆఫీసర్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ : దరఖాస్తు స్వీకరిస్తున్న రేవూరి



రాయపర్తి : దరఖాస్తులు తీసుకుంటున్న ఎంపీడీఓ



ఖానాపురం : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ



నెక్కొండ : సభలో మాట్లాడుతున్న డీటీ రవీందర్

ఉద్యమకారులను ఆదరించాలి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారిని ఆదుకోవాలని ఉద్యమకారులు గంగుల రమేశ్, గాదె బాబు, పోలెబోయిన ప్రభాకర్, గాదె రాజు, పోలెబోయిన కృష్ణ, రవి, సాంబయ్య, కట్రోజు అజయ్, గాదె సందీప్, గోనె రాజు కోరారు. ధర్మారంలో జరిగిన సభలో వారు దరఖాస్తులు అందజేసి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఆందోళన వద్దు : ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట: ఆరు గ్యారంటీల అమలుపై ఆందోళన పడొద్దని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. మండలంలోని చెన్నారంలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. అర్హుల ఎంపిక నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, మండల ప్రత్యేక అధికారి సురేశ్‌కుమార్, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, సర్పంచ్ పి.భాస్కర్‌రావు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మీ, నాయకులు దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని అమృతండా, ధర్మతండా, కందిగడ్డతండాల్లో జరిగిన సభల్లో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ బాలకృష్ణ దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ భారతి, సూపరింటెండెంట్ దయాకర్, ఎంపీఓ శ్రీధర్‌రాజు పాల్గొన్నారు.

పర్వతగిరి: మండలంలోని చింతనెక్కొండ, వడ్లకొండ, చౌటపల్లి, హట్యతండా, పెద్దతండా, దూపతండాల్లో జరిగిన సభల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమాల్లో పెద్దతండా ఉపసర్పంచ్ వీరన్న,



చెన్నారావుపేట: మాట్లాడుతున్న బాలకృష్ణ

మోహన్‌నాయక్, రవీందర్, వెంకన్న, గడ్డం జనార్ధన్, మండల ఎస్సీ సెల్ నాయకుడు కుమార్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని రాగంపేట, రంగాపురం సభల్లో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సుమణవాణి, మనుబోతులగడ్డ, కొత్తూరు సభల్లో తహసీల్దార్ కిరణ్‌కుమార్ దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బాషబోయిన ఐలయ్య, భూస రమ, సోమయ్య, ఎలగందుల రాజు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని పెర్కవేడులో దరఖాస్తుల స్వీకరణను ఎంపీడీఓ గుగులోతు కిషన్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ కుమార్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్‌నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బండి దేవేందర్, కారోబార్ గారె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ: మండలంలోని వెంకటాపురం, తోపనపల్లి, ముదిగొండ, చిన్నకొర్పోలు, చెరువుముందరితండా, హరిచంద్రుతండాల్లో జరిగిన సభల్లో ప్రజల నుంచి డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ నాగరాజు, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అయోధ్య' అక్షింతల పంపిణీ



చెన్నారావుపేట : అక్షింతలతో వస్తున్న భక్తులు



ఖానాపురం: ఆలయంలో పూజ చేస్తున్న భక్తులు

నల్లబెల్లి: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలోని రామమందిరంలో పూజించిన అక్షింతలను, కరపత్రాలను మండలంలోని దస్తగిరిపల్లిలో మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. హనుమాన్ ఆలయంలో ట్రస్ట్ మండల బాధ్యులు మార్త మార్కండేయ భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. తొలుత మండల కేంద్రంలో అక్షింతల శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ మాట్లాడారు. ఈనెల 22న అయోధ్య శ్రీరాముడి ఆలయ ప్రారంభోత్సవ ఘటాన్ని వీక్షించాలని కోరారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో హనుమాన్ గురుస్వామి పుట్టపాక రవి, పెండ్యాల రాజు, దేవేందర్, రాజు, శ్రీను, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని ధర్మరావుపేటలో అయోధ్య రామ మందిర అక్షింతలను సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్, ఎంపీటీసీ విజాకర్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత గ్రామంలోని ఆలయంలో పూజ చేశారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించి అక్షింతలు పంపిణీ



నల్లబెల్లి : దస్తగిరిపల్లిలో..

చేశారు. కార్యక్రమంలో భక్తులు లింగబత్తుల యాకస్వామి, మాద్రాజు వెంకన్న, లక్ష్మీనారాయణ, కొన్కటి రాజు, కుమారస్వామి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి..

చెన్నారావుపేట: మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చేరుకున్న అయోధ్య రామ మందిర అంక్షింతలను సర్పంచ్ సిద్దన రమేశ్, కమిటీ సభ్యులు గ్రామంలోని హనుమాన్ ఆలయానికి చేర్చారు. తొలుత అక్షింతలతో ఆలయానికి ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

● పాపయ్యపేట యువకుల ఔదార్యం

చెన్నారావుపేట: ఉపాధ్యాయుడు పోగొట్టుకున్న బ్యాగును పాపయ్యపేట గ్రామానికి చెందిన యువకులు అప్పగించి ఔదార్యం చాటుకున్నారు. వివరాలిలా.. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జిలకర యాకాంబ్రం మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారులో తన బ్యాగును మంగళవారం సాయంత్రం పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో అదే దారిలో ప్రయాణిస్తున్న మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన భూక్య బాలకృష్ణ, విజయ్, వెంకన్న బ్యాగును గుర్తించి దాన్ని తీసుకెళ్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఎస్సై శ్రీనివాస్ బ్యాగులో ఉన్న సర్వీస్ బుక్, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, నగదు రూ.19 వేల గుర్తించి వివరాల ఆధారంగా యాకాంబ్రంకు సమాచారం అందించారు. యాకాంబ్రం పోలీస్‌స్టేషన్‌కు రాగా బ్యాగును అప్పగించారు. యువకులను ఎస్సై అభినందించారు. ఎస్సై శ్రీనివాస్‌కు, యువకులకు ఉపాధ్యాయుడు యాకాంబ్రం కృతజ్ఞతలు తెలిపారు.

జీపీ సిబ్బందికి దుప్పట్ల పంపిణీ

రాయపర్తి: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రావుల అనిల్‌కుమార్ మాట్లాడారు. లయన్స్ 320 ఎఫ్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు జన్మదిన నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. అనంతరం సూర్యాపేటకు చెందిన పేద విద్యార్థిని కర్నాటి అంజలికి యూపీఎస్సీ కోచింగ్ తీసుకునేందుకు క్లబ్ ఆధ్వర్యంలో రూ.30 వేల సాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ బుద్ధ సునీల్, జోన్ చైర్‌పర్సన్ మందాటి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

సుదర్శన్‌రెడ్డి, పూర్వ జిల్లా కార్యదర్శి కొమురవెల్లి లింగమూర్తి, ఎంజేఎఫ్ పూర్వ జిల్లా కోశాధికారి సరికొండ కృష్ణారెడ్డి, సర్పంచ్ గారె నర్సయ్య, క్లబ్ ఉపాధ్యక్షుడు అల్లాడి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్‌కు బాటలు

దుగ్గొండి: చదువుతోనే బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల సంఖ్యపై ఎమ్మెల్యే అసహనం

స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంపై ఎమ్మెల్యే మాధవరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. 'పాఠశాల ప్రాంగణం విశాలంగా ఉంది. సకల సౌకర్యాలు ఉన్నాయి. విద్యార్థులు ఏరి..' అని ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎలాంటి సహాయం అవసరమైన తాను ముందుంటానని చెప్పారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు రమేశ్‌బాబు, రాజ్‌గోపాల్, ఎల్లంకి రాజయ్య, అనంతుల కుమారస్వామి, సర్పంచ్ చుక్క రమేశ్, హెచ్‌ఎం భద్రమ్మ, పరుపాటి సుధాకర్‌రెడ్డి, పీఈటీ స్వప్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నైపుణ్యాలను వెలికితీసేలా టాలెంట్ టెస్ట్

నెక్కొండ: టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేలా ఉపయోగపడతాయని సూరిపల్లి హైస్కూల్ హెచ్‌ఎం బత్తుల పరమేశ్వర్ తెలిపారు. రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ పోటీలకు అర్హత సాధించిన ఆ స్కూల్ విద్యార్థి యశ్వంత్‌ను పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న యశ్వంత్ డిసెంబర్ 29న జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రవీందర్, సర్పంచ్ సింగారపు గీత, ఎంపీటీసీ మాదాటి శారద, ఎస్‌ఎంసీ చైర్మన్ పరకాల వెంకటమల్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యశ్వంత్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, టీచర్లు

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

నెక్కొండ: ఎస్సీ హాస్టల్ ప్రహరీని ఆక్రమించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కన్వీనర్ ఈదునూరి యాకయ్య ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం తహసీల్దార్ రాజ్‌కుమార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం యాకయ్య మాట్లాడారు. హాస్టల్ ప్రహరీని చల్లా గోదాముల యజమాని చల్లా శ్రీనివాస్‌రెడ్డి జేసీబీతో కూల్చి అందులోని చెట్లను నరికి స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. సదరు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ భవన భూమిని ఆక్రమించుకున్న శ్రీనివాస్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఈదునూరి వెంకటేశ్వర్లు, కందిక వెంకటయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న యాకయ్య

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గీసుకొండ: మండలంలోని కొమ్మాల రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ) 2024 క్యాలెండర్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, సర్పంచ్ వీరాటి కవిత, ఎంపీటీసీ గోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి చింతం నాగరాజు, నాయకులు రాపాల అశోక్, మంద రవీందర్, వనం సదానందం, దామోదర్, పుల్లూరి కృష్ణమూర్తి, లలిత రాణి పాల్గొన్నారు.

మాంటిస్సోరి హైస్కూల్‌లో..

నర్సంపేట: పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో యాజమాన్యం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కరస్పాండెంట్ ఎర్ర జగన్‌మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఎర్ర వెంకటరమణారెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు. క్యాలెండర్ ప్రత్యేకతను వివరించారు. అనంతరం విద్యార్థులకు క్యాలెండర్లు అందజేశారు.

బీఆర్‌ఎస్ యూత్ కన్వీనర్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ యూత్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, ముఖ్యనాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, గుంటి కిషన్, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సింగతి కార్తీక్ పాల్గొన్నారు.



గీసుకొండ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



నర్సంపేట : మాంటిస్సోరి స్కూల్‌లో..



నర్సంపేట : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రేపు సమీక్ష సమావేశం

పర్వతగిరి: మండల కేంద్రంలోని కల్లెడ క్యాంపు కార్యాలయంలో ఈనెల 4న ముఖ్యకార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, అనుబంధ కమిటీల శ్రేణులు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

● '108' చొరవతో ఆస్పత్రికి తరలింపు

చెన్నారావుపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని 108 సిబ్బంది చొరవ తీసుకుని ఆస్పత్రికి తరలించారు. వివరాలిలా.. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన నూనె రాకేశ్ తన ద్విచక్ర వాహనంపై మంగళవారం వెళ్తుండగా జల్లి శివారు వద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడి గాయాల పాలయ్యాడు. అదే సమయంలో నెక్కొండ నుంచి వస్తున్న 108 వాహనంలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ రాజారాం, టెక్నీషియన్ రాజ్‌కుమార్ గమనించి స్పందించారు. వెంటనే రాకేశ్‌ను నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. 108 సిబ్బందిని గ్రామస్తులు, రాకేశ్ కుటుంబీకులు అభినందించారు.

అమ్మవారికి గాజుల సమర్పణ

ఐనవోలు : దనుర్మాస పూజల్లో భాగంగా మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మంగళవారం అమ్మవారికి గాజుల సమర్పణ కార్యక్రమాన్ని అర్చకులు విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి ఆచార్యులు మాట్లాడారు. ధనుర్మాస పూజల్లో భాగంగా మంగళవారం 18వ రోజు గోదా అమ్మవారు స్వయంగా స్తుతించిన తిరుప్పావైలోని విశేషమైన 18వ పాశురం (పాట) అనుసందానం చేసినట్టు తెలిపారు. ఆలయంలో ఉత్సవ మూర్తులుగా ఉన్న లక్ష్మి, పద్మావతి, అలర్మేల్‌మంగ, సీత, గోదా అమ్మవార్లతోపాటు ధ్రువమూర్తిలో ఉన్న లక్ష్మి అమ్మవారికి గాజులను మాలలుగా చేసి సమర్పించే కార్యక్రమం మహిళలతో విశేషంగా నిర్వహించినట్లు వివరించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి గాజులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, సర్పంచ్ కంజర్ల రమేశ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.